క్లుప్తంగా

సర్వీస్ రోడ్డు పనులు పూర్తి




దాచేపల్లి : సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దాచేపల్లి కొట్ల బజార్‌లోని పాత సర్వీస్ రోడ్డుకు ఇరువైపుల వివిధ వ్యాపారాలు చేసుకునే వారు తోపుడు బండ్లు పెట్టుకుని ఉన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వ్యాపారస్తులను నాగులేరు ఒడ్డున సర్వీస్ రోడ్డుకు వెళ్లేలా ఒప్పించారు. సుమారు రూ.30 లక్షల వ్యయంతో సర్వీస్ రోడ్డును బాగు చేయించారు. ఇరువైపుల ప్లాట్‌ఫాంతో తారు రోడ్డు నిర్మించారు. సర్వీస్ రోడ్డు పనులు పూర్తికావటంతో చిరు వ్యాపారులను అక్కడికి తరలించేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

విశ్వాసంతో జీవించాలి



దాచేపల్లి : విశ్వాసంతో జీవించాలని హోసన్నా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ అబ్రహాం అన్నారు. మండలంలోని రామాపురం క్రైస్ట్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చిలో కల్వరి పండుగను శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరిని పాపము నుంచి విముక్తి చేసేందుకు ఏసుక్రీస్తు జన్మించారని, క్రీస్తుని సొంత రక్షకుడిగా అంగీకరించాలన్నారు. సాతాను క్రియలు విడిచి పెట్టి పరిశుద్ధంగా జీవించాలని, క్రీస్తు రాకను కనిపెట్టుకుని జీవించాలని ఆయన చెప్పారు. ప్రభువుకి ప్రార్థన చేసి శోధనల నుంచి విముక్తి పొందాలని, శాశ్వతుడైన దేవున్ని పూర్ణ మనస్సుతో ఆరాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఇమ్మానియేల్, బాబన్న, మోషే పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన



దాచేపల్లి : బాల్య వివాహాలు అరికట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ ఎల్.శ్రీలక్ష్మీ అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆడపిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపించాలని, 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. బాల్య వివాహాల కారణంగా శిశు, మాతృ మరణాలు జరుగుతాయని, తల్లుల్లో రక్తహీనత లోపించటంతో పాటు పిల్లలు బరువు తక్కువగా పుడతారని ఆమె చెప్పారు. చట్టవిరుద్ధంగా బాల్య వివాహాలు చేయవద్దని, ఆడపిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పద్మ, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పట్ల అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న పారాలీగల్ వలంటీర్ సుభాని

సత్తెనపల్లి: బాలల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పారాలీగల్ వలంటీర్ షేక్ సుభాని అన్నారు. సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డీ నాగవెంకటలక్ష్మి ఆదేశాల మేరకు పట్టణంలోని 8వ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన బాలల హక్కులపై అవగాహనా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వీధి బాలల కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా వీధి బాలలకు, తప్పిపోయిన బాలలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పారాలీగల్ వలంటీర్ షేక్ ముబారక్, సహాయ కార్మిక శాఖ అధికారిణి వి.అన్నపూర్ణ, ఏహెచ్‌టీయూ పల్నాడు ఎస్ఐ అల్లూరి రెడ్డి, కార్మిక సిబ్బంది చిన్న కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, సచివాలయం మహిళా పోలీసులు రాచెల్, నళిని, స్థానికులు, పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యం

ఉత్సాహంగా కొనసాగుతున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు



పట్టణంలో సంక్షేమ, అభివృద్ధి పనుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్



పాలువాయిగేటులో సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు



పాలువాయిగేటు గ్రామంలో ప్రచార కిట్‌లను గృహసారథులకు పంపిణీ చేస్తున్న దృశ్యం



అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు



అడిగొప్పలలో సంక్షేమ అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు

పిడుగురాళ్ల: రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలోని 9, 16 వార్డులలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన బాగుందని చెబుతున్నారన్నారు. వార్డులోని ప్రతి ఇంటికి ఏదో ఒక లబ్ధి చేకూరిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి లంచాలు లేకుండా అర్హులైన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. 1వ తేదీ ఉదయాన్నే తలుపు తట్టి మరీ వలంటీర్ పింఛన్ అందజేస్తున్నారన్నారు. ఇలాంటి మంచి పాలన అందించే ముఖ్యమంత్రి ఎవరూ ఉండరని ప్రజలు నోట వింటుంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్లు మాదాల కిరణ్, కత్తెరపు వాసుదేవరెడ్డి, షేక్ అబ్దుల్లా, జూలకంటి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి గడపకు జరిగిన మేలు వివరించాలి

రెంటచింతల: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రిగా జగన్ అవసరం ఎందుకు అనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గడపకు జరిగిన మేలును ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని పాలువాయి గేటు గ్రామంలోని సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె జెడ్పీటీసీ మాజీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ప్రచార కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ నేతలతో కలిసి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సీఎం జగన్ మన గ్రామానికి పలు సంక్షేమ పథకాల ద్వారా మొత్తం రూ.4.70 కోట్లు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలపాలన్నారు. జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 99.5 శాతం అమలుచేసిన విషయాన్ని వివరిస్తూ ఆపు బాబు నాటకం–జగనే మా నమ్మకం అంటూ ప్రచారం చేయాలన్నారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జి సర్పంచ్ చింతా సుబ్బారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం చిన్న బ్రహ్మారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, ఎంపీటీసీ లావు రత్నాకర్‌రావు, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, పార్టీ నేతలు కె.నారాయణ, పేర్ల ముత్తయ్య, ముక్కంటి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రూ.13 కోట్లతో కొత్తగణేశునిపాడు గ్రామాభివృద్ధి

మాచవరం: ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే సీఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని రూ.13 కోట్లతో కొత్తగణేశునిపాడు గ్రామాభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేసినట్లు మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య పేర్కొన్నారు. మండలంలోని కొత్తగణేశునిపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగణేశునిపాడు గ్రామంలో సుమారు రూ.10 కోట్లు సంక్షేమ కార్యక్రమాల ద్వారా అందించినట్లు తెలిపారు. గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ సెంటర్, సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలకు సుమారు రూ.3 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తూ ప్రజా ప్రభుత్వంగా మన్ననలు పొందుతున్న జననేతకు జేజేలు పలుకుతున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని, పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వర ప్రసాద్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చల్లగుండ్ల రాంబాబు, రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కష్టాలలో అండగా నిలిచిన సీఎం జగన్

దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పల 1,2 సచివాలయాల పరిధిలో శుక్రవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలు మాట్లాడుతూ కరోనా సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ముందుగా గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ, అభివృద్ధి వివరాల బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎంపీపీ ఏసూరి సాయిశంకర్, జెడ్పీటీసీ సభ్యులు శెట్టిపల్లి యలమంద, మండల జేసీఎస్ కన్వీనర్ బొబ్బా సీతారామిరెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా శ్రీనివాసరావు, సర్పంచ్ నలబోతు చిన్నబ్బాయి, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాలి రామయ్య, ఎంపీటీసీ షేక్ హుస్సేన్, యలమంద, మధుబాబు, సైదులు, సీతయ్య, నాగుల్ మీరా, రామకృష్ణ, శ్రీను, నాగేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆర్థిక భరోసా కల్పించిన జగన్‌నే గెలిపిద్దాం

మాచర్ల రూరల్: ప్రతి ఒక్కరికీ జగనన్న సంక్షేమ పథకాలను అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని మండల పార్టీ సీనియర్ నాయకులు బూడిద శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం మండలంలోని జమ్మలమడక గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పేదవాడికి ఆర్థిక భరోసా కల్పించి వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టాలనే లక్ష్యంతో జగనన్న నవరత్నాల పథకాలను రూపొందించి ప్రతి ఇంటికి సంక్షేమం అందించాడన్నారు. జెడ్పీటీసీ సభ్యులు మండ్లి మల్లుస్వామి, సర్పంచ్ ముక్కా చౌడమ్మగురవయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు ఆదెయ్య, సుబ్బయ్య, సీతారామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లయ్య, శ్రీను, లక్ష్మయ్య, రామకృష్ణ, లక్ష్మయ్య, అప్పయ్య, జేసీఎస్ కన్వీనర్ వీరారెడ్డి, జయభరత్‌రెడ్డి, బ్రహ్మంనాయక్, బూడిద సైదులు పాల్గొన్నారు.

పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు ఏపీకి జగనే కావాలి



జగనన్నకు మద్దతు తెలపాలని కోరుతున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



గాదెవారిపల్లెలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కారెంపూడి: ప్రతి ఇంటికి లక్షల్లో లబ్ధి చేకూర్చినందుకు భవిష్యత్తులో కూడా మరింత లబ్ధి చేకూర్చేందుకు పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని మండల టీమ్ ప్రతినిధులు ప్రజలకు వివరించారు. మండలంలోని గాదెవారిపల్లె గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం రాత్రి ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పెద్దలతో సమావేశమై అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని గడపలకు వెళ్లి ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇలాగే మరింత ఉన్నతంగా అమలు చేసేందుకు మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కాగా గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు. మండల పార్టీ అధ్యక్షుడు కె.సుబ్రమణ్యం, జేసీఎస్ కన్వీనర్ ఎ.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఎం.శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షఫీ, వైస్ ఎంపీపీ బి.అల్లయ్యసావిత్రి, గాదెవారిపల్లె సర్పంచ్ బైరెడ్డి చినశ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ కూనిరెడ్డి సైదారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్లు, మండల పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి గబ్రూనాయక్

మాచర్ల రూరల్: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది మంచి పౌష్టికాహారంతో పాటు అమ్మ ఒడి, బంగారు తల్లి వంటి ఆర్థిక, ఆరోగ్య పథకాలతో భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం జగనన్నదేనని మండల ప్రత్యేకాధికారి గబ్రూనాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాయవరం గ్రామ పరిధిలోని పాఠశాలలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ జగనన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్యను, మంచి పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య, ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దటంలో సమష్టిగా పనిచేయాలన్నారు. ఎంపీడీఓ సరోజనీదేవి, ఎంఈఓ అల్లి సురేష్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



పిడుగురాళ్ల: వైఎస్సార్ బీమా నగదును శుక్రవారం అందజేశారు. పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో 10వ వార్డుకు చెందిన షేక్ హుస్సేన్‌బీ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించింది. వైఎస్సార్ బీమా ద్వారా సాధారణ మరణానికి లక్ష రూపాయలు ఆమె కుటుంబ సభ్యులకు అందించనున్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదును వార్డు కౌన్సిలర్ షేక్ అబ్దుల్లా చేతుల మీదుగా అందజేశారు. సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ దాసరి వెంకటేష్, వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కారు స్వాధీనం

ఈపూరు: ఆటోను కారు ఢీకొట్టడంతో కూరగాయల వ్యాపారి మృతి చెందిన సంఘటనలో కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు. గురువారం రాత్రి మండల పరిధిలోని వనికుంట సమీపంలో ఆటోలో కూరగాయలు అమ్ముకుంటున్న నాదినీడి ఏడుకొండలును వినుకొండ నుంచి వస్తున్న కారు ఢీకొట్టడంతో ఏడుకొండలుకు తీవ్రగాయాలై మృతిచెందాడు. కారును పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే బీసీలకు మేలు

- ప్రభుత్వ విప్ పీఆర్కే
- టీడీపీని వీడిన 15 బీసీ వర్గీయుల కుటుంబాలు



ప్రభుత్వ విప్ పీఆర్కే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన దుర్గికి చెందిన బీసీ వర్గీయులు

దుర్గి: బడుగు బలహీన వర్గాలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుర్గికి చెందిన 15 కుటుంబాల ముదిరాజ్ వర్గీయులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నక్కనబోయిన లక్ష్మయ్య, మమ్ము సుబ్బారావు, యాదాల మట్టయ్య, నక్కనబోయిన శ్రీనివాసరావు, ఎం.ఆంజనేయులు తదితరులున్నారు. వారికి పీఆర్కే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన నాలుగున్నరేళ్లలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత సీఎం జగన్‌కే చెల్లిందన్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు నామినేటెడ్ పదవుల్లో 50% రిజర్వేషన్ కల్పించి, బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే లబ్ధి చేకూరిందని విమర్శించారు. తమపై, తమ నాయకుడు సీఎం జగన్‌పై నమ్మకంతో పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి పలువురు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ విభాగం కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కటకం చిన వెంకటయ్య, చింతా నరసింహారావు, వెలిదండి రాము, తోట మూర్తి, నక్కనబోయిన రామారావు, చింత రామకృష్ణ, యకటీల శ్రీనివాసరావు, నల్లబోయిన సురేష్, చిట్టేటి వీరాంజి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి



బీఎల్‌వోల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కె.పుల్లారావు

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో బూత్ లెవల్ అధికారులు(బీఎల్‌వోలు) ఎన్నికల విధులు అప్రమత్తంగా నిర్వహించాలని తహసీల్దార్ కట్టేకోట పుల్లారావు తెలిపారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 11 గ్రామాలకు సంబంధించి 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని బీఎల్‌వోలు వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి 18 ఏళ్లు నిండిన వారి ఓటు నమోదు చేయాలన్నారు. మరణించినవారి ఓట్లు తొలగింపు, జీరో డోర్ నెంబర్లు, 10 కన్నా ఎక్కువ ఓట్లు కలిగిన డోర్ నెంబర్లు వంటి అంశాలపై తగు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తనిఖీ చేసి నివేదిక అందజేయాలన్నారు. బీఎల్‌వోలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ జే రాజారావు, ఆర్ఐ దాసరి కాంతారావు, ఎన్నికల సూపర్‌వైజర్లు, వీఆర్వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం



రెంటచింతల: వివిధ స్వామి మాలలు ధరించిన మాలధారులకు అన్నదానం చేయడం పుణ్యఫలమని స్థానిక మల్లిఖార్జునస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు వెల్లటూరి నాగేశ్వరశర్మ అన్నారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప సేవాసమితి మండపంలో సుమారు 280 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వాములకు అన్నదానం చేస్తున్న దాతల కుటుంబ సభ్యులకు హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గురస్వామి బ్రహ్మారెడ్డి అన్నారు.

రజక ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయండి



రజక ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రజక నాయకులు

పిడుగురాళ్ల: రజక ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర రజక సంఘాల ఐక్య వేదిక లీగల్ సెల్ అధ్యక్షులు కంభంపాటి కోటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ బంగ్లా ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో రజక ఆత్మగౌరవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపాటి అంజిబాబు రజక ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న చిట్యాల ఐలమ్మ ప్రాంగణంలో నిర్వహించనున్న రజక ఆత్మగౌరవ సభకు ప్రతి ఒక్కరు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి వెంకటేశ్వర్లు, రోజర్ల నాసరయ్య, మక్కెన నాగరాజు, ఎం.చిన్న వెంకటేశ్వర్లు, కంభంపాటి లింగ, ముక్కంటి, కొత్తసిరి యలమంద, సుబ్బారావు, పసుమర్తి పండు, రామారావు, బి.రాముడు, లారీ శ్రీనివాసరావు, అనిల్, ప్రసాద్, లక్ష్మయ్య, మడేల స్వామి పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డుల పరిశీలనకు విజ్ఞానయాత్ర



పత్తి కొనుగోలును పరిశీలిస్తున్న జిల్లా మార్కెటింగ్ అధికారి సూర్యప్రకాశ్‌రెడ్డి, క్రోసూరు యార్డు సెక్రటరీ శివశంకరరెడ్డి

క్రోసూరు: ఇతర రాష్ట్రాలలోని మార్కెట్ యార్డుల్లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు, అడ్మిస్ట్రేషన్ పద్ధతులు, ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు చేపట్టిన కార్యక్రమాలు తెలుసుకునేందుకు పాలకవర్గ సభ్యుల విజ్ఞాన యాత్రకు తీర్మానం జరిగింది. శుక్రవారం యార్డు పాలకవర్గ సభ్యులతో చైర్మన్ ఈదా సాంబిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై తీర్మానాలు చేపట్టటం జరిగింది. యార్డులో పశువుల సంతలో మరొక షెడ్డు నిర్మాణం, కోల్డు స్టోరేజి నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్, వైస్ చైర్మన్ గార్లపాటి దాసు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలును పరిశీలించిన సూర్యప్రకాశ్‌రెడ్డి..

దూళ్లిపాళ్ల జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రంలో పత్తి కొనుగోలును జిల్లా మార్కెటింగ్ అధికారి సూర్యప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. పత్తి కొనుగోళ్లు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. దూళ్లిపాళ్లలో పత్తి కొనుగోలు కేంద్రం పెట్టటం వలన రైతులకు కూలీ ఖర్చులు చాలా వరకు తగ్గాయన్నారు. నేరుగా ఇక్కడకే చేరుకోవటంతో పాటు మంచి ధరకే రైతులకు బిల్లులు అవుతున్నాయన్నారు. రైతులకు సీసీఐ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.